# Inter-state narcotics racket busted, 166 kg of marijuana seized

**PNS** ■ HYDERABAD

In a major crackdown on interstate drug trafficking, the Special Operations Team (SOT) of LB Nagar Zone, along with Hayathnagar Police, arrested four individuals involved in smuggling 166 kilograms of dry marijuana worth over Rs 50 lakh.



The accused were caught during a vehicle check near Dhananjaya Function Hall, Hayathnagar.

The arrested persons identified as Vikas Baban Salve (30) – a painter from Ahmednagar, Maharashtra, Ranganath Yurajn Sadve (36) – a farmer from Aurangabad, Maharashtra, Sagar Gajanan Khandebharad (29) – a Central Government railway employee from Buldhana, Maharashtra Amol Narayan Borde (26) – a driver from Aurangabad, Maharashtra.

# గంజాయి అక్రమ రవాణా.. నిందితుల అరెస్టు

- ఒడిశా, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా
- పట్టుబడిన పాత నేరస్తుల ముఠా
- ఇద్దరిపై పెండింగ్‌లో నాన్‌బెయిల్ వారెంట్స్
- 166 కిలోల గంజాయి స్వాధీనం



కేసు వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూన్ 20(నమస్తే తెలంగాణ): జైల్లో దోస్తీ చేసి ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయి సరఫరా చేస్తున్న ఘరాన ముఠాను రాచకొండ ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇద్దరు ప్రధాన సూత్రధారులు అయినప్పటికీ ఆయా పోలీస్‌స్టేషన్లలో వీరిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. పాత కేసుల్లో కోర్టుకు హాజరుకాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ తాజాగా రాచకొండ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ముఠా నుంచి రూ.65 లక్షల విలువైన 166కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్  సీపీ కార్యాలయంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర, అహ్మదాబాద్‌కు చెందిన వికాస్ బాబన్ సాల్వే 2022లో అలేర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 900 కిలోల గంజాయితో పట్టుబడగా నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. అదే జైల్లో ఒడిశాకు చెందిన మైక్ అలియాస్ రాహుల్‌తో పరిచయమైందని ఈ క్రమంలో జైలు నుంచి విడుదలైన వికాస్ పాత నేరస్థుడైన రంగనాథ్ యూరజన్ సాదేవ్, రైల్వే ఉద్యోగి నాందేడ్ సబ్ డివిజన్‌లో నాలుగో గ్రేడ్ ఉద్యోగి సాగర్ గజానన ఖందేబారద్ అలియాస్ సాగర్, డ్రైవర్ అమోల్ నారాయణ బోరేలను ఒడిశాకు చెందిన రాహుల్‌కు పరిచయం చేయించగా వీరు ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి నుంచి 166కిలోల గంజాయితో ఏపీ మీదుగా ఖమ్మం, సూర్యాపేట్, ఓఆర్ఆర్, సంగారెడ్డి, జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రకు వెళ్తుండగా ఓఆర్ఆర్ సమీపంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్ నేతృత్వంలో ఎస్ఓటీ పోలీసులు స్థానిక హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ బృందంతో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా గంజాయితో వెళ్తున్న వాహనం పట్టుబడింది. కాగా ఇందులో అలేర్ పోలీస్‌స్టేషన్‌లో వికాస్‌పై, భద్రాచలం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రంగనాథ్‌పై నాన్‌బెయిల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి గంజాయితో పాటు కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సీపీ కోరారు.

# ఒడిశా టు మహారాష్ట్ర.. వయా హైదరాబాద్



- గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా అరెస్టు
- రూ.65 లక్షల విలువైన 166 కిలోలు స్వాధీనం

**ఎల్బీనగర్, వెలుగు:** ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ, హయత్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద రూ.65 లక్షల విలువైన 166 కేజీల గంజాయి, కారు,4 ఫోన్లు, రూ.6,200 స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఎల్బీనగర్ లో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన వికాస్ బాబన్, రంగనాథ్ యురాజన్ సాద్వే, సాగర్ గజానన్, అమోల్ నారాయణ్ బోర్డ్ ముఠాగా ఏర్పడ్డారు. గురువారం ఒడిశాలో గంజాయి కొని మహారాష్ట్రలో అమ్మేందుకు హైదరాబాద్ మీదుగా ఫోర్స్ ట్రాక్స్ క్రూయిజర్ లో వెళ్తున్నారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ, హయత్ నగర్ పోలీసులు ధనుంజయ ఫంక్షన్ హాల్ వద్ద వీరిని పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. గంజాయి అమ్మిన ఒడిశాకు చెందిన మైక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ షకీర్ హుస్సేన్, హయత్ నగర్ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

## 166 కిలోల గంజాయి స్వాధీనం

## వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు



**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** గంజాయి రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను ఎల్‌బినగర్ ఎస్‌ఓటి పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.50లక్షల విలువైన 166 కిలోల గంజాయి, కారు, నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.6,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బి నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర, అహ్మద్ నగర్‌కు చెందిన వికాస్ బాబన్ సాల్వే పేయింటింగ్ పనిచేస్తున్నాడు, ఔరంగబాద్‌కు చెందిన రంగనాథ్ యురాజన్ సద్వే, సాగర్ గజానన్ ఖండేబారాద్ రైల్వే ఉద్యోగి, అమోల్ నారాయన్ బోర్డే కలిసి గంజాయి రవాణా చేస్తున్నారు. ప్రధాన నిందితుడు వికాస్‌బాబన్‌కు ఒడిసాకు చెందిన మైక్ అలియాస్ రాహుల్‌తో పరిచయం ఉంది. వికాస్‌కు చేస్తున్న పనిలో వస్తున్న డబ్బులు సరిపోవడంలేదు. దీంతో సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేశాడు. ఒడిసా నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ వేశాడు. ఈ విషయం మిగతా వారికి వికాస్ చెప్పాడు. సులభంగా డబ్బులు వస్తాయని ఆశపడిన నిందితులు గంజాయి రవాణా చేసేందుకు ఒప్పుకున్నారు. అందరు కలిసి ఒడిసాలో రాహుల్ వద్ద 166కిలోల గంజాయి కొనుగోలు చేసి కారులో హైదరాబాద్ మీదుగా తరలిస్తున్నారు. ఈ విషయం తెలిసిన పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలోనే కారులో తనిఖీలు నిర్వహించగా గంజాయి ఉంది. వెంటనే నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.